



Truth of News
# సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 245 | బుధవారం 25 ఫిబ్రవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## సేవా తీర్థ్‌లో
# తొలి కేబినెట్ భేటీ...

### కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్రం

- 'సేవా తీర్థ్' నూతన ప్రాంగణంలో ప్రధాని మోదీ అధ్యక్షతన తొలి కేబినెట్ సమావేశం
- దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాకు ఆమోదం
- కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు గ్రీన్ సిగ్నల్
- భారత్‌ను ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు 'సేవా సంకల్ప్'
- రూ.12,236 కోట్లతో రైల్వే, మెట్రో సహా పలు మౌలిక ప్రాజెక్టులకు ఆమోదముద్ర



న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం మంగళవారం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. నూతనంగా ప్రారంభమైన 'సేవా తీర్థ్' సముదాయంలో జరిగిన ఈ తొలి సమావేశంలో,

- మిగతా 2లో..

## గత ప్రభుత్వ పెద్దలు
# బాధ్యత తీసుకోకపోవడం దుర్మార్గం

- టీటీడీ నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందన్న సీఎం చంద్రబాబు
- పక్కా ప్రణాళికతో నిబంధనలు మార్చి అనర్హులైన సంస్థలకు టెండర్లు
- జంతువుల కొవ్వు, రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేశారని ఆరోపణ
- సిట్ నివేదికలోని అంశాలను, ఆధారాలను అసెంబ్లీలో బయటపెట్టిన ముఖ్యమంత్రి
- టీటీడీ ఛైర్మన్ పీఏ ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బు దొరికిందన్న చంద్రబాబు

అమరావతి– సూర్య వాస్తవం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందని, ఇది దేవుడికే అపచారం చేసిన మహా పాపమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలో సంచలన విషయాలు ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. పక్కా ప్రణాళికతో, వ్యవస్థీకృతంగా ఈ స్కామ్‌కు పాల్పడ్డారని, శ్రీవారి నైవేద్యానికి వాడే నెయ్యిని ప్రమాదకరమైన రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు.



దేవుడి విషయంలో జరిగిన ఈ మహా పాపంపై గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకుండా, బుకా యించడం దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. నిబంధనల మార్పుతో మొదలైన కుట్ర ఈ కుంభకోణానికి బీజం టెండర్ నిబం ధనల మార్పుతోనే పడిందని చంద్రబాబు వివరిం చారు. తమకు అనుకూలమైన, అనర్హత ఉన్న సంస్థలకు కాంట్రాక్ట్ కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం నిబంధనలను పూర్తిగా నీరుగార్చిందని ఆరో పించారు. రోజుకు

- మిగతా 2లో..

## ప్రధాని తన ఇమేజ్ కోసమే
# ఒత్తిడికి తలొగ్గారు

- అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారన్న రాహుల్ గాంధీ
- వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- రైతులు, టెక్స్‌టైల్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన
- భోపాల్ సభతో దేశవ్యాప్త కిసాన్
- సమ్మేళన్‌లకు కాంగ్రెస్ శ్రీకారం

న్యూఢిల్లీ– సూర్య వాస్తవం



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం కోసం ప్రధాని మోదీ దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అమెరికా ఒత్తిడికి పూర్తిగా లొంగి పోయారని ఆయన ఆరోపించారు. మంగళవారం భోపాల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'మహా కిసాన్ సమ్మేళన్'లో

- మిగతా 2లో..

## కొత్త జిల్లాలో తొలిసారిగా...
# నేడు మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

- కొత్త జిల్లాగా ఏర్పాటయ్యాక ముఖ్యమంత్రి తొలి పర్యటన ఇదే
- రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన
- గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టు పనుల ప్రారంభం
- మార్కాపురం పట్టణంలో ప్రజావేదిక సభలో పాల్గొననున్న సీఎం

2లో



## ప్రతి ఒక్కరికి తోడుగా నీడగా ఉంటా



- మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి

2లో

## ప్రభుత్వ అధినేత తప్పు చేశారని
# నేనెప్పుడూ చెప్పలేదు

- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

అమరావతి– సూర్య వాస్తవం

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప



ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

**పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి**

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియో గించిన 68 లక్షల

- మిగతా 2లో..



## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు..

- ఖాళీల భర్తీపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన
- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామన్న మంత్రి
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను తీర్చిదిద్దుతామని హామీ
- శాసనమండలిలో సభ్యుడి ప్రశ్నకు సమాధానమిస్తూ కీలక ప్రకటన
- గత ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శ
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తిరిగి ప్రారంభించామని వెల్లడి

అమరావతి– సూర్య వాస్తవం

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న ఖాళీలను యుద్ధప్రాతి పదికన భర్తీ చేస్తామని,

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## వైఎస్సార్‌పై చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించాలి

- వైసీపీ చేసిన తప్పులను వైఎస్సార్‌కు ఆపాదిస్తున్నారని షర్మిల మండిపాటు
- ఏడు కొండలు వెంకన్నవే అని జీవో ఇచ్చింది వైఎస్సారే అని వ్యాఖ్య
- వైసీపీలో వైఎస్సార్ లేరన్న షర్మిల

2లో

# సేవా తీర్థ్‌లో తొలి కేబినెట్ భేటీ...

(మొదటిపేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా అందించడం, కేరళ పేరును 'కేరళం'గా మార్చడం సహా అనేక కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. దీంతో పాటు, రాబోయే రోజుల్లో భారత్‌ను ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలబెట్టడమే లక్ష్యంగా 'సేవా సంకల్ప్' పేరిట ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. నేడు 'సేవా తీర్థ్' ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశం దేశ ప్రగతి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది అని కేబినెట్ అభివర్ణించింది. వలసవాద గతం నుంచి ఆత్మవిశ్వాసంతో కూడిన నవ భారతం వైపు సాగుతున్న ప్రయాణానికి ఈ నూతన పరిపాలనా కేంద్రం ఒక శక్తివంతమైన చిహ్నమని తీర్మానంలో పేర్కొన్నారు. 'సేవా తీర్థ్' అనే పేరు సేవ, బాధ్యత, అంకితభావాలకు ప్రతిరూపమని, ఇక్కడ పరిపాలనను ఒక పవిత్ర యాత్రగా భావిస్తామని వివరించారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ.. "స్వదేశీ ఆలోచన, ఆధునిక దృక్పథం, 140 కోట్ల ప్రజల అపార సామర్థ్యంతో భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు సంకల్పం చేశాం" అని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాల్లో భాగంగా, బాలికల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధక (హెచ్‌పీవీ) 'గర్దాసిల్' టీకాను అందించే కార్యక్రమానికి పచ్చజెండా ఊపారు. అదేవిధంగా, కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఆమోదించింది. మౌలిక సదుపాయాల కల్పనకు ఊతమిస్తూ సుమారు రూ.12,236 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో అహ్మదాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు, జబల్‌పూర్ రైల్వే లైన్ డబ్లింగ్ పనులు ఉన్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసే సంస్కరణలకు కూడా ఆమోదం లభించింది. ప్రభుత్వ పరిపాలన అధికార కేంద్రంగా కాకుండా, ప్రజల సాధికారతకు కేంద్రంగా పనిచేయాలని 'సేవా సంకల్ప్' తీర్మానంలో స్పష్టం చేశారు. 'నాగరిక దేవో భవ' (పౌరుడే దైవం) అనే సూత్రాన్ని పాటిస్తూ, ప్రతి నిర్ణయం 140 కోట్ల ప్రజల సేవకే అంకితమవుతుందని పేర్కొన్నారు. గత దశాబ్దంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడాన్ని గుర్తుచేస్తూ.. 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వేగంతో భారత్‌ను త్వరలోనే ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు దృఢ సంకల్పం తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం మీద, ఈ సమావేశం 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా ఒక బలమైన పునాది వేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రధాని తన ఇమేజ్ కోసమే ఒత్తిడికి తలొగ్గారు

(మొదటిపేజీ తరువాయి)

రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ ఒప్పందం ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారత్ అమెరికా నుంచి రూ.9 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ, టెక్స్‌టైల్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "టెక్స్‌టైల్ రంగాన్ని ఇప్పటికే నాశనం చేశారు. బంగ్లాదేశ్‌కు సున్నా శాతం సుంకాలు ఇచ్చిన అమెరికా, తమ నుంచి పత్తి కొనాలంటూ భారత్‌పై ఒత్తిడి తెస్తోంది" అని రాహుల్ విమర్శించారు. "తన రాజకీయ భవిష్యత్తును, వ్యక్తిగత ఇమేజ్‌ను కాపాడుకోవడానికే నరేంద్ర మోదీజీ ఒత్తిడికి తలొగ్గారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రధానిని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించి ఈమెయిళ్లు, వీడియోలతో సహా కీలక ఆధారాలు తన వద్ద ఉన్నాయని, వాటిని ఇంకా బయటపెట్టలేదని ఆయన తెలిపారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా తలపెట్టిన కిసాన్ సమ్మేళనాలకు ఈ సభతో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. ఈ ఒప్పందం వల్ల పత్తి, సోయాబీన్, మొక్కజొన్న వంటి పంటలకు ప్రమాదం వాటిల్లుతుందని, రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో త్వరలో ఇలాంటి సభలు నిర్వహించనున్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రైవేటు కాలేజీలకు ధీటుగా వాటిని తీర్చిదిద్దుతామని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ శాసనమండలిలో అనంతపురం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల మంజూరుపై సభ్యుడు ఏ. శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ బలోపేతానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొత్తగా 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేసినట్టు చెప్పారు. వీటిలో అన్నింటికీ బోధన సిబ్బంది, 5 కళాశాలలకు బోధనేతర సిబ్బంది పోస్టులను కూడా మంజూరు చేశామని వివరించారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమర్శించారు. "నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో, ఏ ఉపాధ్యాయుడు ఎక్కడ పనిచేస్తున్నారో కూడా సరైన డేటా లేదు. ఆ సమాచారాన్ని సేకరించడానికే నాకు 20 నెలల సమయం పట్టింది" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల అభివృద్ధికి తమ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తోందని మంత్రి తెలిపారు. "ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను తీర్చిదిద్దడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు అవసరమైన అధ్యాపకులను నియమిస్తాం. ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తాం. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యలో మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించామని, విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. జూనియర్ కాలేజీల్లో ఖాళీల భర్తీ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన మండలికి హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు

(మొదటిపేజీ తరువాయి)

కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.

**టెండర్ నిబంధనల ఉల్లంఘనతో కుట్ర**

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

**ఇది హిందూ ధర్మంపై దాడి**

ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు.

శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్తమాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

# గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకపోవడం దుర్మార్గం

(మొదటిపేజీ తరువాయి)

4 లక్షల లీటర్ల పాలు సేకరిం చాలనే నిబంధనను పూర్తిగా తొలగించారు. నెయ్యి తయారీలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారు. డైరీల వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గిం చారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్ వంటి కీలక ప్రక్రియలకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఈ మార్పులతో అర్హత లేని 'బోలే బాబా', 'వైష్ణవి డైరీ' వంటి షెల్ కంపెనీలకు నెయ్యి సర ఫరా చేసే అవకాశం కల్పించారని సీఎం పేర్కొన్నారు.

**జంతువుల కొవ్వు, డిటర్జెంట్లతో కల్తీ**

సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని, అది రసాయనాల మిశ్రమమని సిట్ నివేదికలోని అంశాలను చంద్రబాబు ఉటంకించారు. నెయ్యి తయారీకి రిఫైన్డ్ పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను బేస్‌గా వాడారని తెలిపారు. రంగు కోసం 'బీటా కెరాటిన్', వాసన కోసం 'ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్', నురుగు కోసం డిటర్జెంట్లలో వాడే 'లబ్సా యాసిడ్' వంటి ప్రమాదకర రసాయనాలు వాడినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, 2024 జూలైలో వచ్చిన ఎన్డీబీ నివేదిక ప్రకారం నెయ్యిలో జంతువుల కొవ్వు (బీఫ్ టాలో) అవశేషాలు ఉన్నట్లు తేలిందని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల లంచాలు, నివేదికల తొక్కివేత**

ఈ మొత్తం వ్యవహారంలో భారీగా లంచాలు చేతులు మారాయని చంద్రబాబు ఆరోపించారు. అప్పటి టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న బ్యాంకు ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బును సిట్ గుర్తించిందని తెలిపారు. కిలో నెయ్యికి రూ.25 చొప్పున చిన్నపన్న కమీషన్ డిమాండ్ చేశారని ఆరోపించారు. ప్లాంట్ తనిఖీలకు వెళ్లిన అధికారులకు ఖరీదైన ఫోన్లు, బంగారం, వెండి నాణేలు లంచంగా ఇచ్చి అనుకూల నివేదికలు తెచ్చుకున్నారని అన్నారు. 2022లోనే సీఎఫ్టీఆర్ఐ ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ అని (బీటా సిటోస్ట్రాల్ పాజిటివ్) స్పష్టంగా ఉన్నా, అప్పటి టీటీడీ బోర్డు ఆ నివేదికను తొక్కిపెట్టిందని చంద్రబాబు ఆరోపించారు.

బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినప్పటికీ 'బోలే బాబా' సంస్థ 'వైష్ణవి', 'మాల్గంగ' వంటి షెల్ కంపెనీల ద్వారా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించిందని వివరించారు. సిట్ దర్యాప్తులో భాగంగా నకిలీ ల్యాబ్ రిపోర్టులు, ఫేక్ ఇన్వాయిస్‌లు, లంచాల వివరాలున్న డైరీలు, రసాయనాల డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసులో నేరపూరిత కుట్ర (120బి), ఆహార కల్తీ (272, 273), మోసం (420), మత మనోభావాలను దెబ్బతీయడం (295ఎ), అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు చంద్రబాబు సభకు వివరించారు.



# ప్రతి ఒక్కరికి తోడుగా నీడగా ఉంటా

**- మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం :** ప్రతి కార్యకర్తకు నాయకులకు తోడుగా నీడగా ఉంటానని, రానున్న రోజులు మంచి రోజులు వస్తాయని ఎవరు అధైర్య పడవద్దు రానున్నది మన వైసీపీ ప్రభుత్వమేనని ప్రతి నాయకుడికి కార్యకర్తకి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పించారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి పులివెందుల చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం వైఎస్ జగన్ పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయం చేరుకొని ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని సమస్యలు తెలుసుకుంటూ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీ సంఖ్యలో కదిలి వచ్చిన ప్రజలను వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు.25వ తేదీ ఉదయం 9.30 గంటలకు పులివెందుల నివాసం నుంచి బయలుదేరి వేంపల్లి మండలం నందిపల్లి చేరుకుంటారు. అక్కడ వెలసిన నూతన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం పులివెందుల చేరుకుని భాకరాపురం క్యాంప్ ఆఫీస్లో ప్రజాదర్బార్ నిర్వహించి గత కొద్దిరోజులు కిందట వివాహాలు జరిగిన నూతన వివాహ జంటలను కలిసి ఆశీర్వదించే కార్యక్రమాలు చేపట్టనున్నారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌పై చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించాలి

**- వైసీపీ చేసిన తప్పులను వైఎస్సార్ కు ఆపాదిస్తున్నారని షర్మిల మండిపాటు**

**- ఏడు కొండలు వెంకన్నవే అని జీవో ఇచ్చింది వైఎస్సారే అని వ్యాఖ్య**

**- వైసీపీలో వైఎస్సార్ లేరన్న షర్మిల**

**అమరావతి - సూర్య వాస్తవం :**




ఏపీ అసెంబ్లీలో తిరుమల లడ్డూ కల్తీపై జరుగుతున్న చర్చ ఇప్పుడు వైఎస్ కుటుంబాన్ని రచ్చకీడ్చమే కాకుండా, రాజకీయంగా కొత్త మలుపులు తిరుగుతోంది. వైసీపీ చేసిన తప్పులను తన తండ్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆపాదించడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు' కూటమి ప్రభుత్వ తీరు ఉందని ఎద్దేవా చేస్తూ, అసెంబ్లీ రికార్డుల నుంచి వైఎస్సార్‌పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ హయాంలో ఏడు కొండలను రెండు కొండలు చేయాలని చూశారన్న విమర్శలను షర్మిల గట్టిగా తిప్పికొట్టారు. "జరిగిందంతా తప్పుడు ప్రచారమే. నాడు ప్రతిపక్ష నేతగా చంద్రబాబే బురద చల్లారు. వాస్తవానికి ఏడు కొండలు వెంకన్నవేనని 2007లో శాశ్వత జీవో ఇచ్చి చరిత్ర సృష్టించింది వైఎస్సార్" అని ఆమె గుర్తు చేశారు. తిరుమల క్షేత్రంలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవడానికి జీవో 746, 747లను తీసుకొచ్చి కఠిన నిబంధనలు అమలు చేసిన ఘనత తన తండ్రిదేనని, లడ్డూకు 2009లో అంతర్జాతీయంగా పేటెంట్ రైట్స్ సాధించింది కూడా ఆయనేనని స్పష్టం చేశారు. వైసీపీ పాలనను, వైఎస్సార్ సంక్షేమ పాలనను ఒకటిగా చూడవద్దని షర్మిల హితవు పలికారు. "వైసీపీ పాలన దోచుకుతినే పాలన అయితే, వైఎస్సార్ పాలన పేదల సంక్షేమ పాలన. వైసీపీలో అసలు వైఎస్సార్ లేనే లేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజశేఖర్ రెడ్డి ముమ్మాటికీ కాంగ్రెస్ మనిషి అని, కడవరకు కాంగ్రెస్‌లోనే బతికిన ఆయనను వ్యక్తిగతంగా దూషించడం చంద్రబాబుకు భావ్యం కాదన్నారు. వేద పండితుల కోసం 'ఆయుష్మాన్ భవ', దళితుల కోసం 'దళిత గోవిందం' వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న మహానేతను దేవుడిగా కొలుస్తారని అన్నారు.

# సంపాదకీయం

## ఏటా రూ.54 వేల కోట్ల దానం




దేశంలో దాతృత్వ కథలు సంపన్నులతో మొదలవుతాయి. ఆ తరువాతే సామాన్యుల వంతు.సంపన్నుల్లో కార్పోరేట్ సంస్థల సామాజిక బాధ్యత బడ్జెట్లు, బిలియనీర్లు ఇచ్చే కోట్ల రూపాయల వంటి ఆకర్షణీయ అంశాలు చాలా ఉన్నాయి. కానీ భారత్‌లో సామాన్యులు చేసే దానధర్మాలే ఎక్కువని ఓ నివేదిక చెబుతోంది. సంస్థాగత పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థలు దాతృత్వంలో పెద్ద పాత్ర పోషిస్తున్నాయనే సంప్రదాయ వాదనను 'హౌ ఇండియా గివ్స్ 2025 నివేదిక' సవాలు చేస్తోంది. దీన్ని అశోకా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రఫీ రూపొందించింది. దాతృత్వంలో పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థల కంటే ఎక్కువగా సాధారణ, మధ్య తరగతి వర్గం పెద్ద పాత్ర పోషిస్తున్నట్లు ఈ నివేదిక చెబుతోంది. భారత్‌లో గృహస్తులు ఏటా నగదుతో పాటు దుస్తులు, ఇతరత్రా వస్తువుల రూపంలో దాదాపు '54వేల కోట్ల రూపాయలు' స్వచ్ఛందంగా ఇస్తున్నారని ఈ నివేదిక అంచనా వేసింది.వారిలో 68 శాతం మంది ఏదో ఒక రూపంలో దానం చేస్తున్నట్లు నివేదిక తెలిపింది.

ఇందులో 48 శాతం మంది ఆహారం, దుస్తులు లేదా ఇంట్లో వాడి పడేసిన వస్తువులు, 44 శాతం మంది నగదుగానూ, 30 శాతంమంది లాభాపేక్షలేని, మతపరమైన సంస్థలతో కలిసి అందించే స్వచ్ఛంద సేవ రూపంలో ఉంది.అన్నదానం కోసం ఇచ్చే విరాళాల్లో ఎక్కువ శాతం మతపరమైన ఉచిత అన్నదాన పథకాలకు వెళుతోంది. అలాగే ఈ సంస్థలు ప్రకృతి విపత్తుల వేళ అందించే సాయంతోపాటు ఇతర పనులలోనూ స్వచ్ఛందంగా పాల్గొంటున్నాయి. "భారత్ ప్రజల్లో దాతృత్వగుణం ఎక్కువ. సంపన్నుల కంటే సాధారణ ప్రజలు విరాళాలు ఇవ్వడంలో, దాన ధర్మాలు చేయడంలో పెద్ద పాత్ర పోషిస్తున్నారని మా పరిశోధనలో తేలింది. దాతృత్వం దేశ ప్రజల్లో సాంస్కృతికంగా, విస్తృతంగా ఇమిడి పోయింది" అని అశోకా యూనివర్సిటీలో సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రఫీ హెడ్ జిన్నీ ఉప్పల్ చెప్పారు.భారతీయుల్లో ఉదారత్వం కేవలం సంపన్నుల్లోనే కాదు, మత విశ్వాసాలను పాటించే సమూహాలు, ప్రత్యక్షంగా అడిగే సాయాలు, ఆదాయంతో సంబంధం లేకుండా సాధారణ ప్రజలు చేసే దానాలతో ఇది ముడి పడి ఉంది.భారత్‌లోని 20 రాష్ట్రాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 7 వేల మంది అభిప్రాయాలు సేకరించి ఈ నివేదిక రూపొందించారు.ఈ విశ్లేషణ నేషనల్ శాంపిల్ సర్వే మీద ఆధారపడి ఉంది. రోజువారీ దాతల వివరాలను పొందుపరిచేందుకు ప్రభుత్వం భారీ స్థాయిలో గృహ వినియోగానికి సంబంధించి సర్వే నిర్వహిస్తుంది. దీన్ని నేషనల్ శాంపిల్ సర్వే చేపడుతుంది.ఈ సర్వేలో పాల్గొన్నవారు మూడు నెలల కాలంలో తాము ఎంత తరచుగా, ఎంత మొత్తం విరాళంగా ఇచ్చామో చెప్పారు.వార్షిక అంచనాలను రూపొందించేందుకు సర్వేలో సేకరించిన అంశాల ఆధారంగా నివేదికలో అంశాలను నిర్ధరించారు.ఈ సర్వే 'రోజువారీ దానాల'ను పరిశీలించింది. బిచ్చగాళ్లకు సాయం చేయడం, కుటుంబం లేదా స్నేహితులకు వ్యక్తిగతంగా సాయపడటం, సంస్థాగత, మతేతర సంస్థలకు విరాళాలు ఇవ్వడం లాంటివి ఇందులో ఉన్నాయి.అంతే కాకుండా ఇది "విడిగా ఇవ్వడాన్ని" (రిటైల్ గివింగ్) కూడా పరీక్షించింది. రిటైల్ గివర్స్ అంటే సంపన్నులు కాకుండా, సాధారణ వ్యక్తులు లాభాపేక్ష లేని సంస్థలకు ఇచ్చే విరాళాలు. ఈ సర్వే దానానికి సంబంధించి విస్తృత పరిధిలో డేటాను సేకరించింది. అందులో వ్యక్తులకు నేరుగా సాయమందించడం, మత సంస్థలకు విరాళాలు ఇవ్వడం లాంటివి ఉన్నాయి.సామీప్యత, విశ్వాసం అధారంగానే చాలా మంది దానాలు చేస్తున్నట్లు సర్వే గుర్తించింది.విరాళాలు ఇచ్చే వారిలో దాదాపు 40 నుంచి 45 శాతం మంది ప్రజలు మతపరమైన సంస్థలకు ఇస్తున్నారు.ఇందులో ఎక్కువ వాటా పట్టణ ప్రాంతాల్లోని బిచ్చగాళ్లు, నిరాశ్రయులకు వెళుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో మతపరమైన సంస్థలకు ఎక్కువ విరాళాలు అందుతున్నాయి."దానం చేయడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తున్నది ఏంటని మేము అడిగినప్పుడు మతపరమైన విశ్వాసమే తమకు ప్రేరణ అని 90శాతం మందికి పైగా చెప్పారు" అని అశోకా యూనివర్సిటీలో సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రపీ పరిశోధన అధిపతి క్రిషాను చక్రవర్తి చెప్పారు.వ్యక్తిగతంగా వచ్చి నేరుగా అడగడం, ప్రచారం, ఇళ్ల వద్దకు విరాళాలు సేకరించేవారు, ప్రార్థనా స్థలాలు లేదా బహిరంగ ప్రదేశాలు ఏదైనా కావచ్చు ప్రజలు ఇలాంటి చోటనే విరాళాలు ఇస్తున్నారు. అంతే కానీ డిజిటల్ ప్రచారాలు లేదా విరాళాలు సేకరించే కార్యక్రమాలను పెద్దగా పట్టించుకోవడం లేదు.చదువుకు దాన గుణానికి పరస్పర సంబంధం ఉందని సర్వేలో తేలింది. రోజువారీ దాన ధర్మాలు చేసే వారిలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఎక్కువ మంది ఉన్నారు.అయితే దాన ధర్మాలు చేయడం కేవలం సంపన్నులు, చదువుకున్న వాళ్లకే పరిమితం కాదు. నెలకు రూ.4వేల నుంచి రూ.5వేలు సంపాదించే వారిలోనూ సగం మంది దానం చేస్తున్నారు. వారి సంపాదన పెరిగే కొద్దీ దానాలు చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోంది.ఇందులో లింగపరమైన అంశాలు చిన్నవే అయినా స్పష్టంగా ఉన్నాయి. మగాళ్ల పెత్తనం ఉన్న ఇళ్లలో కాస్త ఎక్కువగా మతపరమైన దానాలు చేస్తుంటే, మహిళల పెత్తనం ఉన్న ఇళ్లలో నిరుపేదలకు దానం చేయడం ఎక్కువగా ఉంది."ఈ సర్వేలో కీలకమైన అంశం ఏంటంటే భారతీయుల్లో రోజువారీ దానాలు చేయడం అనేది అప్పుడప్పుడు కాకుండా క్రమబద్ధంగా ఉంది" అని ఉప్పల్ చెప్పారు."ఇది ఆదాయం, వయసు, లింగం, గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా అన్ని చోట్లా, అందరిలోనూ ఉంది. దైనందిన సామాజిక జీవితంలో కనిపిస్తూనే ఉంటుంది" అన్నారు.మరో ముఖ్య విషయం ఏంటంటే, భారత్‌లో మొత్తం దానధర్మాల్లో రోజూ దానం చేసే వారి వాటా 15శాతం వరకు ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి.పదిహేను శాతమే అయినప్పటికీ వ్యవస్థీకృత సామాజిక రంగానికి అందుతున్న ప్రైవేట్ డొనేషన్లలో మూడో వంతుగా ఉంది."రోజూ దానం చేసే వాళ్లు ఇచ్చేది కొద్ది మొత్తమే అయినా, సామాజికంగా ప్రభావం చూపడంలో ప్రజల భాగస్వామ్యాన్ని సూచిస్తోంది" అని ఉప్పల్ చెప్పారు.సర్వేలో ప్రజల నుంచి వచ్చిన సమాధానాలను వారి రోజువారీ ఖర్చులతో కలిపి చూసినప్పుడు, ప్రజలు ఖర్చు చేసే తీరుతెన్నులు దానధర్మాలు చేయడానికి ఎలా దోహద పడుతున్నాయో పరిశీలించారు.ఇంటి ఖర్చులు పెరిగే కొద్దీ, విరాళాలు ఇవ్వడం, దానం చేసే మొత్తం కూడా పెరుగుతున్నట్లు సర్వే గుర్తించింది."ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారత్ కూడా ఒకటి. భారత జీడీపిలో ప్రజల వినిమయశక్తి ప్రధాన భాగం. గృహ వినియోగం విస్తరిస్తున్న కొద్దీ, దాన ధర్మాలు, విరాళాలు పెరిగే అవకాశం ఉంది" అని ఉప్పల్ చెప్పారు.అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ప్రజల రోజువారీ దాన ధర్మాలు, విరాళాలు ఎన్జీవోలకు వెన్నెముక లాంటివి.ఈ సర్వేను మత పరమైన వేడుకలు, పండుగలు తక్కువగా ఉండే మార్చ్–ఏప్రిల్ మధ్య నిర్వహించినట్లు ఉప్పల్ తెలిపారు."మతపరమైన సంస్థలకు ఇచ్చే వ్యక్తిగత విరాళాలు ఎక్కువగా ఉండటంతో మతపరమైన సందర్భాలు ఉన్న నెలల్లో ప్రజల్లో ఎక్కువ మంది విరాళాలు ఇస్తారని భావించవచ్చు" అని ఆమె అన్నారు.

# ఎవడిగోల వాడిదే

### లడ్డూ అంశంలో సమాధానంలేని ప్రశ్నలెన్నో

**తిరుపతి – సూర్య వాస్తవం**





తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సెగలు పుట్టిస్తోంది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటూ ఒకరిపై ఒకరు విమర్శల యుద్ధం చేసుకుంటున్నాయి. ఈ వివాదంలో అసలు నిజానిజాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ఇరు పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీ నెయ్యి సరఫరా జరిగిందంటూ టీడీపీ ఆధారాలతో సహా బయటపెట్టగా, వైఎస్సార్‌సీపీ దీనిని తీవ్రంగా ఖండిస్తోంది. జంతు కొవ్వు లేదని తమకు క్లీన్ చిట్ లభించిందంటూ సోషల్ మీడియాలో భారీగా ప్రచారం మొదలుపెట్టింది. అయితే, సరఫరా అయిన పదార్థం అసలు నెయ్యే కాదని సిట్ నివేదికలో తేలినప్పుడు క్లీన్ చిట్ అనే మాట ఎక్కడ నుంచి వచ్చిందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇలా రోజుకో కొత్త మలుపుతో ఈ వ్యవహారం రచ్చకెక్కుతోంది. వైసీపీ తనను తాను సమర్థించుకునే క్రమంలో ఇందాపూర్ డెయిరీ ప్రస్తావనతో పాటు హెరిటేజ్ సంస్థను కూడా వివాదంలోకి లాగింది. వాస్తవానికి ఈ కల్తీ నెయ్యి సరఫరాకు, హెరిటేజ్ సంస్థకు ఎటువంటి సంబంధం లేకపోయినా, రాజకీయంగా పైచేయి సాధించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తోంది. దీనివల్ల అసలు చర్చ పక్కదారి పట్టి, సంస్థల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలే ప్రధానంగా మారుతున్నాయప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిటీపై వైఎస్సార్‌సీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో వైసీపీ తరపున టీటీడీ విషయాల్లో న్యాయపోరాటం చేసిన సుబ్రహ్మణస్వామి ఏకసభ్య కమిటీకి వ్యతిరేకంగా పిటిషన్ వేశారు. కానీ అనుకూల తీర్పు రాలేదు. అటు ప్రభుత్వం మాత్రం తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదని, ఏకసభ్య కమిటీ ద్వారా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని చెబుతోంది. ఈ రాజకీయ రణరంగంలో భక్తుల ఆవేదనను అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం పూర్తిగా విస్మరించాయనే విమర్శలు వస్తున్నాయి. కోట్ల మంది హిందువుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రసాదం అపవిత్రం అయిందనే బాధ భక్తుల్లో ఉంది. కానీ, నేతలు మాత్రం తమ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి, ప్రత్యర్థిని బద్నాం చేయడానికి పడుతున్న తాపత్రయం చూసి సామాన్య భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేయకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటమే అసలైన పరిష్కారం. ఆలయ పవిత్రతను కాపాడటం, నాణ్యమైన ముడి పదార్థాల సేకరణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రాజకీయ చదరంగంలో భక్తిని పావుగా వాడుకోకుండా, తప్పు చేసిన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని భక్తుల డిమాండ్ గా మారింది.

### భస్మాసుర హస్తం అవుతుందా


భస్మాసుర హస్తం గురించి.. ఇట్టే తెలిసిపోతుంది. పురాణ గాథలపై అవగాహన ఉన్నవారు ఈ విషయాన్ని ఇట్టే గ్రహించగలరు. శివుడు తపస్సుతో బ్రహ్మాసురుడు ఒక వరం పొందుతాడు. తాను ఎవరి తలపై చేయి పెడితే వారు భస్మం అయ్యేలా వరం అది. చివరకు శివుడునే సంహరించాలనుకుంటాడు. కానీ మోహిని రూపంలో ఉన్న విష్ణువు అదే భస్మాసురుడిని తన చేయితోనే అంత బంధించి.. లోక కళ్యాణం పరిసమాప్తం చేస్తాడు. అయితే ఇప్పుడు అదే భస్మాసురుడి మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయం రివర్స్ అయ్యింది. చేజేతులా సుప్రీంకోర్టుకు వెళ్లి ఏపీ ప్రభుత్వానికి సహకారం అందించేలా చేసింది. సుప్రీంకోర్టులో తాజాగా ఏపీ ప్రభుత్వ చర్యలకు అనుమతులు వచ్చాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దగ్గర ఉండి ప్రభుత్వానికి అనుకూలంగా ఆదేశాలు వచ్చేలా చేసిందిటీటీడీ లడ్డుకు సంబంధించి నెయ్యి కల్తీ వ్యవహారం గత కొన్ని నెలలుగా ఏపీలో నలుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో విచారణ జరిపితే తమకు ఇబ్బందులు వస్తాయని భావించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. టీటీడీ మాజీ అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. సిబిఐ నేతృత్వంలో విచారణ జరగాలని కోరారు. అయితే దీనిపై అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు ఇచ్చింది. సిబిఐ నేతృత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఏడాదికి పైగా విచారణ చేపట్టిన సిట్.. తమ విచారణ నివేదికను చార్జ్ షీట్ రూపంలో కోర్టుకు సమర్పించింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. అందులో లోపాలను సైతం సరిదిద్దుకోవాలని భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐపీఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిటీని నియమించింది.ఏదైనా ఒక దర్యాప్తు సంస్థ ఒక అంశంపై విచారణ చేపట్టి చార్జ్ షీట్ దాఖలు చేస్తే.. చర్యలకు ఆదేశిస్తే.. అందులో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుమానంగా పరిగణించింది. అందుకే మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామిని రంగంలోకి దించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకసభ్య కమిటీని తప్పు పట్టి విమర్శలు చేసి ఉంటే కొంత వరకు వర్క్ అవుట్ అయ్యేది. ప్రజల్లో అనుమానం కలగడానికి అవకాశం కలిగేది. కానీ సుబ్రహ్మణ్యస్వామి ద్వారా ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తీర్పు అనుకూలంగా వస్తే మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని చూసింది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ కరెక్ట్ అని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చేలా చేయడంలో వైసిపి విజయవంతం అయింది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్ని దారులు మూసుకుపోయాయి. ఏక సభ్య కమిటీ ఇచ్చిన నివేదికలు ఫైనల్ కానున్నాయి. అందులో ప్రతికూల అంశాలు వచ్చిన నోరు తెరిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశమే లేదు. ఇది ముమ్మాటికి ఆ పార్టీకి భస్మాసుర హస్తమే..

# కర్ణాటక కాంగ్రెస్‌లో మరో వివాదం

### - 38 మంది ఎమ్మెల్యేలు చాన్స్ ఇవ్వాలంటూ లెటర్

**బెంగళూరు – సూర్య వాస్తవం**






కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి రాజకీయాలు వేడెక్కాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పదేపదే ఢిల్లీకి వెళ్లి వస్తున్నారు. ఇదే సమయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడంతో సీఎం మార్పుపై రెండు మూడు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం వెలువడుతుందనే సంకేతాలు వస్తున్నాయి. ఇదే సమయంలో తొలిసారి గెలిచిన 38 మంది ఎమ్మెల్యేలు.. కాంగ్రెస్ పెద్దలకు లేఖ రాయడం మరో కొత్త సమస్య వచ్చి పడింది.కర్ణాటక కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పుపై కొనసాగుతున్న సస్పెన్షన్ ఇంకా వీడలేదు. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య సీఎం కుర్చీ కోసం మరోసారి ఆసక్తికర పోరు నెలకుంది. సీఎం మార్పు తప్పదని కొన్నాళ్లుగా ప్రచారం సాగుతోంది. ఈ సాగదీత పార్టీకి మంచిది కాదని, 2028 ఎన్నికల్లో గెలవాలంటే తప్పకుండా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని అధిష్ఠానాన్ని కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. కర్ణాటక పంచాయతీ హైకమాండ్‌కు పంటి కింద నలుసులా మారింది. ఈ తరుణంలో మరో కొత్త తలనొప్పి వచ్చి పడింది. క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ కోరుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో పాటు సీఎం సిద్ధరామయ్య, డీకేలకు తొలిసారి గెలిచిన 38 మంది ఎమ్మెల్యేలు లేఖ రాశారు.కొత్తగా ఎన్నికైన తమకు క్యాబినెట్‌లో అవకాశం కల్పించాల్సి కోరుతూ 'యువ నాయకత్వం కోసం ప్రజల నుంచి వచ్చిన స్పష్టమైన తీర్పు' అని వారు ఆ లేఖలో అభివర్ణించారు. 2023 ఎన్నికల్లో విజయం తర్వాత 34 మందితో ఏర్పడిన మంత్రివర్గంలో తమలో ఎవరికి అవకాశం ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. 'మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినవారికి కూడా క్యాబినెట్‌లో చోటు కల్పించడం న్యాయమైందే' అని డిమాండ్ చేశారు. కొత్తవారికి అవకాశాలు ఇవ్వాలని కోరిన వారు.. కనీసం ఐదుగుర్ని క్యాబినెట్‌లోకి తీసుకుంటే అనుభవానికి యువశక్తి,తోడైతే పాలన మరింత మెరుగుపడటానికి సహాయపడుతుందని వాది ంచారు. తొలిసారిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన తమకు మంత్రులుగా అవకాశం కల్పించడం అవసరమని పేర్కొన్నారు. భారత రాజకీయాల్లో కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలకు క్యాబినెట్‌లోకి తీసుకోవడం అసాధారణ మేమీ కాదన్న వారు.. పలు రాష్ట్రాల్లో మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులుగా, సీఎంలుగా కీలక బాధ్యతలు అప్పగించిన సందర్భాలు న్నాయని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ సిద్ధాంతం, పారదర్శక పాలన పట్ల తమ నిబద్ధతను నొక్కి చెబుతూ.. యువ ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించడం వల్ల పార్టీ సంస్థాగతంగా బలోపేతమవుతుందని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని నిలుపుకోవడంలో సహాయపడుతుందని ఆ ఎమ్మెల్యేలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికే నాయకత్వం మార్పుపై మల్లగుల్లాలు పడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానికి ఈ లేఖతో కొత్త చిక్కు వచ్చి పడింది.నాయకత్వ మార్పుపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ సంచలనంగా మారింది. తనను దెబ్బతీయడానికి కొందరు కుట్రలు చేస్తున్నారని, సామాజికంగా వెనుకబడిన వర్గానికి చెందిన తనపై రాజకీయ కుట్రలు సహజమేనని సిద్ధరామయ్య అన్నారు. అయితే, తాను పిరికివాడిని కాదని, అలాగే తన రాజకీయ జీవితం పూలబాట కాదన్నారు. ప్రజా మద్దతుతోనే రాళ్లు, ముళ్లున్న రాజకీయ రహదారిని దాటుతూ వచ్చానని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల తనను కలిసిన మంత్రులు సతీష్ జార్ఖిహోళి, మాజీ మంత్రి రాజణ్ణ, ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం సూచిస్తామని చెప్పారు.



## వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి రానున్న నైమిశారణ్య పీఠాధిపతులు

### - ఆలయ కార్యనిర్వాహణ అధికారి సుభాష్

**వేంపల్లె - సూర్య వాస్తవం :** మండలంలోని అడ్డరోడ్లోగల శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం నైమిశారణ్య పీఠాధిపతులు హిందూధార్మిక సేవ సంస్థ వ్యవస్థాపకులు పూజ్య శ్రీ బాలానందంసరస్వతి స్వామి వారిచే నేడు శ్రీశివమహా పురాణం సారాంశం గురించి గొప్పప్రవచనంకలదు. కావున ఆలయ ఛైర్మన్ పివి. రమణ, ఆలయ కార్యనిర్వాహణాధికారి కడప సుభాష్ మాట్లాడుతూ బాలానంద సరస్వతి స్వామి తో శ్రీ మహా శివపురాణం గురించి గొప్పగా శివుని గురించి శివపురాణం సారాంశం గురించి గొప్ప ప్రవచనం కలదని వేంపల్లి మండల చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులందరూ, అడ్డరోడ్లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు, పాల్గొని ఈకార్యక్రమాన్నిజయప్రదం చేయాలని తెలియజేశారు .

## ఘనంగా మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి వారి పట్టాభిషేకం మహోత్సవం

### - బ్రహ్మంసాగర్‌లో పుణ్యనదీ స్నానం ఆచరించిన మఠాధిపతి





**బ్రహ్మంగారిమఠం - సూర్యవాస్తవం :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాములవారి మఠం 8వ తరం 12వ పీఠాధిపతి శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారు పట్టాభిషేక మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమై నట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. మఠం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలు భక్తజన సందోహం మధ్య ప్రారంభమ య్యాయి. తన తండ్రి వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం మఠాధిపతులు శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకట స్వాముల వారు ఆయన ధర్మపత్ని ఉమాదేవి అమ్మగారు ఉదయం మఠం ప్రాంగణం నుంచి పురవీధుల గుండా మేళ తాళాలతో వేద పండితుల మంత్రాచరణతో బ్రహ్మం సాగర్ వరకు బయలుదేరారు. అక్కడ బ్రహ్మం సాగర్ వద్ద మఠాధిపతి స్వాముల వారు గంగా జలానికి హారతి ఇచ్చి పూజలు నిర్వహించి. అనంతరం పుణ్య నది స్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి తమ్ముడు శ్రీ దత్తాత్రేయ స్వామి ,భవిష్యత్తు మేనేజర్ పి పి ఎన్ ప్రసాద్, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి కంది మల్లయ్య పల్లె పుర సంస్థాన ప్రజలు ఉన్నారు.


## సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్‌లో పులివెందుల విద్యార్థుల ప్రతిభ



**పులివెందుల- సూర్య వాస్తవం :** ఈనెల 22 వ తేదీన ఆదివారం తిరుపతిలో జరిగిన సెకండ్ ఓపెన్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మన పులివెందుల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.పులివెందుల పట్టణానికి చెందిన బి.ఎస్.ఆర్ మార్స్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభ కనబరిచార అని అలాగే బంగారు పథకాలు సాధించారు అని అకాడమీ అధినేత,కోచ్ బి.శ్రీనివాస్ రావు తెలిపారు.పథకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పులివెందులలోని తల్లిదండ్రులు ప్రముఖులు అభినందించారు.అని కోచ్ తెలిపారు. బంగారు పతకం సాధించిన విద్యార్థులు. వి.హేతాత్రి, ఎం.చందు, బి.అన్విత, ఓ.జీవన శ్రీ, తన్మయి, రజిత పథకం సాధించిన విద్యార్థులు. ఓ.జతిన్ రెడ్డి, బి.జస్విత, సుప్రియ,ఎన్. చిన్మయి. కాంస్య పథకం సాధించిన విద్యార్థులు ఎన్.పీయూష్, కిరణ్ తదితరులుపాల్గొన్నారు.

## బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తులసి రెడ్డి





**వేంపల్లె - సూర్య వాస్తవం :**

వేముల మండలం పెర్నపాడు బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. రైతుల ఇబ్బందులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ, ప్రకాశం జిల్లాలలో రబీ సీజన్లోబుడ్డ శనిగ ప్రధాన పంట అని, దాదాపు రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల్లో ఈ పంట వేస్తారని అన్నారు.ఈ సంవత్సరం దిగుబడి బాగా వచ్చింది. కానీ గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీసం మద్దతు ధర క్వింటాలకు 5875 రూపాయలు కాగా, మార్కెట్లో వ్యాపారులు 4700 రూపాయలకు కొన్నారు. దీనివలన రైతులు క్వింటాలకు దాదాపు వెయ్యి రూపాయలు చొప్పున నష్టపోయారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు,మిగతా పార్టీలు,ప్రజా సంఘాలు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుతో తులసి రెడ్డి ఫోన్లో మాట్లాడారు.

ప్రభుత్వం జిల్లాలో 21 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని తులసి రెడ్డి అన్నారు.ఒక్కొక్క ఎకరాకు ఏడు క్వింటాళ్లు చొప్పున మాత్రమే కొంటామని షరతు విధించడం సమంజసం కాదని, ఎన్ని క్వింటాళ్లు పండితే అన్ని క్వింటాళ్లు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనాలని తులసిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల ఖాతాలో 15 రోజులకు డబ్బు జమ చేస్తామని ప్రభుత్వం చెబుతున్నదని దానిని వారానికి కుదించాలని విజ్ఞప్తి చేశారు. తేమశాతం, వ్యర్థ పదార్థాలు, దెబ్బతిన్న గింజలు, ఇలా రకరకాల షరతులతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, నామా వినయ్, మండల వ్యవసాయ అధికారి ఓబులేసు, వ్యవసాయ ఎక్స్టెన్షన్ ఆఫీసురు సురేష్, మాజీ సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, రైతులు రాఘవరెడ్డి,రామ్మోహన్ నాయుడు, రామాంజనేయరెడ్డి నరసింహారెడ్డి,చలపతి తదితరులు పాల్గొన్నారు.

## నందిపల్లె నందీశ్వరాలయాన్ని దర్శించిన తులసి రెడ్డి





**వేంపల్లె - సూర్య వాస్తవం :** కడప జిల్లా, వేంపల్లి మండలం, నందిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన నందీశ్వరాలయాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మంగళవారం దర్శించారు. ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, నందిపల్లి సర్పంచ్ మారం సులోచనమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పందిళ్ళపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి తదితరులు తులసి రెడ్డికి సాగర ఆహ్వానం పలికారు. ఆలయ ప్రాంగణమంతా తిరిగి ఆలయ విశేషాలను తులసి రెడ్డి అడిగి తెలుసుకున్నారు. దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని తులసి రెడ్డి అన్నారు. ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని,అశాంతితో అలమటించే ఆధునిక మానవునికి దేవాలయాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, పుణ్యక్షేత్రాలు ప్రశాంతిని కలిగిస్తాయి అన్నారు. నందిపల్లె గ్రామంలో కోట్ల రూపాయల ఖర్చుతో సర్వాంగ సుందరంగా ఆధ్యాత్మికత ఉట్టి పడేటట్లు నందీశ్వరాలయాన్ని నిర్మించినందుకు ఆలయ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, గ్రామ సర్పంచ్ సులోచనమ్మ ను,నందిపల్లి గ్రామస్తులను, దాతలను తులసి రెడ్డి అభినందించారు. పరమేశ్వరుని నివాసం కైలాసం కాగా భూలోకంలో భూకైలాసంగా నందిపల్లె నందీశ్వరాలయాన్ని నిర్మించాలని కొనియాడారు. ఈ శివాలయం నుండి ప్రశాంతి కిరణాలు, ప్రశాంతి సౌరభాలు పరిసరాలకు ప్రసరించాలని తులసి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేముల మండల శాఖ అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశ, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల అలవాటుతో చిద్రమవుతున్న యువత




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** మాదకద్రవ్యాల అలవాటుతో యువత భవిష్యత్తు నాశనమవుతుందని రాయచోటి ట్రాఫిక్ సిఐ కులాయప్ప అన్నారు. సారక్క వీటిని నిర్మూలన నేటితరం విద్యార్థుల చేతుల్లోనే ఉందని అందుకు విద్యార్థులు నడుం బిగించాలని అన్నారు. స్థానిక మోసాపేట పీఎం శ్రీ సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి ఉదయం ప్రధానోపాధ్యాయులు మనోహర్ బాబు అధ్యక్షతన మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఇందులో రాయచోటి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కులాయప్ప ,పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ లక్ష్మీప్రసాద్, మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నిషేధిత డ్రగ్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్తు అందించాలన్నారు. విద్యార్థుల దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకూడదని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాయచోటి ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తున్నదని, మత్తుకు బానిసకా కావడానికి అనేక కారణాలు ఉంటాయని ఆయన అన్నారు.




పరిసరాల ప్రభావం చెడు స్నేహితులు, సన్నిహితుల వల్ల చెడు మార్గాల వైపు విద్యార్థులు వెళ్ళవద్ద న్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ మొదట చిన్న అలవాటుతో మొదలైన మత్త పదార్థాలు మనిషిని మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా కృంగదీస్తాయని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సాఫ్ట్ డ్రింకింగ్ అలవాటు వల్ల పిల్లలలో చిన్నప్పుడు నుంచే షుగర్ వ్యాధి వస్తుందని అన్నారు వాటికి బదులుగా ఇంటివద్ద సహజ పానీయాలు తయారు చేసుకుని తాగడం యువత అలవర్చుకోవాలని అన్నారు. ఈ విధమైన సహజ పానీయాలతో కుటుంబం మొత్తం ఆరోగ్యకరంగా ఉంటుందని తద్వారా ఆరోగ్య భారత్ ను రూపొందించవచ్చునని ఆయన ఉద్ఘాటించారు కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రమాదేవి ,శేఖర్ , ఆంజనేయులు వీరారెడ్డి, రఘునాథ నాయక్ మరియు ఈగల్ టీం ,శక్తి టీం లు,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుగవాశి ఆనందబాబు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల వంట ఏజెన్సీ అధ్యక్షులు కారం శెట్టి గిరి పాల్గొన్నారు.

# టమోటా రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- నేరుగా వినియోగదారులకు విక్రయం ప్రారంభం
- వ్యవసాయ మార్కెట్ కమిటీలో మూడు టన్నుల నాటు టమోటాలు రైతు ధరకే అందుబాటులో
- ఉయ్యాల ప్రవీణ్



**నాయుడుపేట- సూర్య వాస్తవం :** టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తిరుపతి జిల్లా నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ప్రకటించారు. రైతుల వద్ద నుంచి నేరుగా టమోటాలను కొనుగోలు చేసి, మధ్యవర్తుల పాత్ర లేకుండా వినియోగదారులకు విక్రయించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ధరల పతనం కారణంగా టమోటా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రైతుకు న్యాయమైన ధర లభించడంతో పాటు, వినియోగదారులకు కూడా తక్కువ ధరకే టమోటాలు అందే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో మూడు టన్నుల నాటు టమోటాలను రైతు ధరకే విక్రయానికి సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రజలు నేరుగా ఏఎంసి కార్యాలయానికి వచ్చి టమోటాలను కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. మధ్యవర్తుల వల్ల రైతులకు నష్టం కలగకుండా, వినియోగదారులకు అధిక ధరలు పడకుండా ఉండేలా ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ చర్య ద్వారా రైతులకు ఆర్థికంగా ఊరటనిస్తూ, మార్కెట్‌లో స్థిరత్వం తీసుకురావడం లక్ష్యమని చెప్పారు. టమోటాలు కొనుగోలు చేయదలచిన వారు లేదా మరిన్ని వివరాల కోసం ఏఎంసి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, అలాగే సభ్యులు కార్తిక్ ను 9866452009 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.



# అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- రెండవ రోజు సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణం ఐసిడిఎస్ రెండవ రోజు అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలకు కార్యాలయం ముందు దీక్షలు సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్వి నాయుడు సిఐటియు మండల కార్యదర్శి నిర్మల మాట్లాడు తూ అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం జరిగే రిలే దీక్షలకు మద్దతు ఇస్తూ మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అ ధ్యక్షులు ఆర్ వి నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు అండ్ హెల్పర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని వారి డిమాండ్లు పరిష్కారం అయ్యేవ రకు పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలియజే శారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ వ ర్కర్ల సమస్యలు పరిష్కరించ కపోతే చలో విజయవాడ కా ర్యక్రమానికి అందరూ కదిలి రావాలని తెలిపారు. గత ప్రభుత్వంలో అంగ న్వాడీ వర్క ర్లు 42 రోజుల పాటు సమ్మె నిర్వహిస్తున్నప్పుడు తెలుగు దేశం ప్రభుత్వం మేము వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తా మని సమ్మె టెంట్ల దగ్గర హా మీలు ఇవ్వడం జరిగింది.అ న్నారు మరి ఇప్పుడు ఎందు కు అంగన్వాడి వర్కర్ల సమ స్యలు పరిష్కరించ లేక పోతు న్నారు వారి డిమాండ్లు నెరవే ర్చలేక పోతున్నారో ప్రభుత్వ మే సమాధానం ఇవ్వాలని తె లిపారు ఇప్పటికైనా అంగన్వా డీ వర్కర్ల సమస్యల పరిష్క రించకపోతే రాబోవు దినాల్లో ఉద్యమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వి.నిర్మల, మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చందు, ఉపాధ్యక్షురాలు ఓనర్ అమ్మ ఊర్మిళ, హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, అంగన్వాడీ వర్కర్ల సంఘం కోశాధికారి, కళ్యాణి ప్రాజెక్ట్ లీడర్ రేష్మ, సెక్టర్ లీడర్లు అరుణ, లలిత, పార్వతీ, శోభ నాగరత్న తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి, లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేసేంత వరకు పోరాటం ఆగదు
- సీఐటీయు నాయకులు నక్కి శ్రీకాంత్
- రెండోవ రోజు దీక్షలను ప్రారంభించిన నాయకులు




**డోన్ – సూర్య వాస్తవం :** అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యల పైన రాష్ట్ర ముఖ్య మంత్రి స్పందించాలని పరిష్కారం చేయాలని పరిష్కారం చేసేంతవరకు పోరాటం ఆగదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 26,27 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అప్పటికి స్పందించకుంటే మార్చి 2న జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీ లంతా సిద్ధం కావాలని సీఐటీయూ నాయకులు నక్కిశ్రీకాంత్, రామాంజనేయులు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రామత్ బీ, గుల్సర్, నాగ లక్ష్మీ పిలుపునిచ్చారు. ముందుగా ఎమ్మార్వో కార్యాలయం ముందు జరుగుతున్న రెండో రోజు దీక్షలలో సిఐటియు నాయకులు నక్కి శ్రీకాంత్ రామాంజనేయులు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నాయకురాలు రమ్మద్వి,గుల్సర్ బేగం, నాగలక్ష్మి,పులి శేఖర్, వీరితోపాటు మరో 150 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు నక్కి శ్రీకాంత్ రామాంజనేయులు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్ట్ నాయకురాలు రామత్ బీ, గుల్సర్ బేగం, నాగ లక్ష్మి లు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000 లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్సెంటర్లుగా మార్చాలని, గ్రాట్యూటి అమలుకు గైడ్ లేన్స్ రూపొందించాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని,అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేదీ లేకుండా అందరికీ అమలు చేయాలని,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చెయ్యాలని,పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,మే నెల అంతా వేసవి సెలవుల జీఓ వెంటనే ఇవ్వాలని, లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్వాంటిటి పెంచాలి. మెనూచార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరా చెయ్యాలని,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. 5 సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలి.

ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని గత రెండు సంవత్సరాలుగా అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు తెలిపిన ప్రభుత్వం స్పందించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల స్పందించి పరిష్కారం చేయాలని లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి తప్పదని హెచ్చరించారు

# 17 ప్రధాన అంశాలపై నివేదిక అందజేయండి

- పీఎం ఈశ్వరయ్యకు వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు చైతన్య వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పీజీ నల్లప్ప




**శింగనమల – సూర్య వాస్తవం :** శింగనమలలోని విజయలక్ష్మి మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాచార హక్కు చైతన్య వేదిక జిల్లా కార్యదర్శిలు మిట్ట పవన్ కుమార్, కడియాల వెంకటనారాయణ, మంగళవారం శింగనమల మండల కేంద్రం లోని విజయలక్ష్మి మండల మహిళా సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం జిల్లా ఉపాధ్యక్షులు పీజీ నల్లప్ప, ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వరయ్యకు వినతి పత్రం అందజేశారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(ఎ) ప్రకారం, సెక్షన్ 17 కీలక అంశాలతో కూడిన నివేదికను అందజేయాలని కోరారు.

**చట్టపరమైన బాధ్యత:** కార్యాలయం తన సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించాలని, దీనివల్ల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని పీజీ నల్లప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చైతన్య వేదిక జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు పీజీ నల్లప్ప, జిల్లా కార్యదర్శి లు మిట్ట పవన్ కుమార్, కడియాల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# నీటి సరఫరా అంతరాయానికి సహకరించండి


- పురపాలక ఇన్‌చార్జి కమిషనర్ మునికుమార్



**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో కొన్ని ఏరియాలలో నీటి సరఫరా అంతరాయానికి సహకరించా లని పులివెందుల పురపాలక ఇంచార్జ్ కమిషనర్ మునికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా తెలియజేస్తూ పులివెందుల పట్టణమునకు సరఫరా చేయు నక్కపల్లి టాంక్ వద్ద పైప్ లైన్ మరమ్మతులకు గురి కావడంతో తేదీ 25-02-2026 నుండి 26-02-2026 బుధవారం, గురువారం) వరకు పులివెందుల పట్టనములోని బాకరపురము, గుంత బజార్, నగరిగుట్ట, రాజీవ్ కాలనీ మరియు ఎస్ బి ఐ కాలనీలకు నీటి సరఫరా అంతరాయము కలుగును. తిరిగి తేదీ 27-02-2026 అనగా శుక్ర వారం నాడు యధావిధిగా నీటి సరఫరా జరుగును. కావున ప్రజలందరూ సహకరించవలసినదిగా పులివెందుల పురపాలక ఇన్చార్జ్ కమిషనర్ మునికుమార్ తెలిపారు.

# విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గించే మార్గాలపై హార్ట్‌ఫుల్ నెస్ అవగాహన

- ప్రిన్సిపాల్ నాగేంద్ర




**వేంపల్లె – సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం, కాలేజీ గేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హార్ట్ ఫుల్నెస్ సంస్థ వారు నియమించిన కోఆర్డినేటర్లతో విద్యార్థులకు ఒత్తిడి పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి పై అవగాహన లేక ఎన్నో కుటుంబాలలో విషాద ఛాయలు నెలకొన్నాయని, ఒత్తిడ్లను అధిగమించి జీవనం ఎలా సాగించి మా జీవితాలలో వెలుగులు నింపుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థులలో అవగాహన కల్గి భావితరాలు బంగారు బాట వేసుకోవాలని వేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వానికి మరియు విద్యాశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ ప్రిస్టేటర్స్ శ్రీనివాసులు , కృష్ణయ్య, శివ నాగ వేణీ,రమేష్ రెడ్డి,వెంకటేష్ మొదలగు వారందరూ విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా వివరిస్తూ,ధ్యానం ద్వారా ఒత్తిడికి లోను కాకుండా తమ ఆరోగ్యాలను ఏ విధంగా కాపాడుకోవాలో ప్రాక్టికల్ గా చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, చరిత్ర శాఖాధిపతి బాల్కొండ గంగాధర్, కంప్యూటర్ శాఖాధిపతి కిరణ్ మై, వాణిజ్య శాఖాధిపతి డాక్టర్ మల్లేశ్వరమ్మ, గణిత అధ్యాపకులు రాజారెడ్డి, ప్రసాద్, రేష్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పులివెందుల చరిత్ర రచనకు తవ్వా కృషి అభినందనీయం

## - కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల– సూర్య వాస్తవం :** చారిత్రకంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా ఘనత కలిగిన పులి వెందుల చరిత్ర రచనకు డా.తవ్వా వెంకటయ్య చేస్తున్న కృషి అభినం దనీయమని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్అవినాష్ రెడ్డి కొనియాడారరు. తనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతగా మంగళ వారం ఉదయం వైఎస్ అవినాష్ రెడ్డిని పులివెందులలోని తన స్వగృహంలో తవ్వా వెంకటయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. తాను త్వరలో వెలువరించనున్న పులివెందుల చరిత్ర పుస్తకం గురించి వైఎస్ అవినాష్ రెడ్డితో చర్చించారు . వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో రాజకీయంగా, సాంస్కృతికంగా పులి వెందుల తాలూక ఎంతో వైవిధ్యాన్ని పునికి పుచ్చుకుందని గుర్తు చేశారు. వెంకటయ్య మాట్లాడుతూ తాను రచిస్తున్న పులివెందుల చరిత్రలో పులివెందుల చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక అంశాలను విశదీకరిస్తున్నట్లు వివరించారు. పులివెందులను కేంద్రీకృతంగా చేసుకొని వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిలు చేసిన అభివృద్ధిని గురించి పొందుపరుస్తున్నానని చెప్పారు. కేవలం సినీ రంగం వల్ల పులివెందులపై ఏర్పడిన ఫ్యాక్షన్ మచ్చ వాస్తవం కాదని అందుకు భిన్నంగా ఇక్కడ ప్రజల మనస్తత్వాలు, సహజ స్వభావమెంత స్వచ్ఛంగా ఉంటుందో ఉదాహరణలతో రాసినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షులు వల్లంబాయి హృషి కేశవ రెడ్డి, వైసిపి నేతలు శివారెడ్డి, రాజేష్ లు తదితరులుపాల్గొన్నారు.

# జయహో చంద్రన్న... సాహో వెలుగొండ కార్యక్రమం విజయవంతం చేద్దాం

## - వై. నాగేశ్వరరావు యాదవ్, డీసీఎంస్ చైర్మన్








**కర్నూల్ - సూర్య వాస్తవం :** మార్కాపురం జిల్లా బెస్తవారి పేట మండలం లో ఎమ్మెల్యే అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి కన్వీనర్ ఎస్ మోహన్ రెడ్డి ఏఎంసి చైర్మన్ పి భూపాల్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరు రాము శ్రీనివాసరెడ్డి టౌన్ ప్రెసిడెంట్ దూదేకుల ఖాసీం, జనరల్ సెక్రెటరీ నరసింహ యాదవ్ తో కలిసి డీసీఎంస్ చైర్మన్ రేపు ఫిబ్రవరి 25న మార్కాపురం జిల్లా లో నిర్వహించనున్న "జయహో చంద్రన్న - సాహో వెలుగొండ " కార్యక్రమనికి ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన సువార్తలకు కించను డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు, అన్నా క్యాంటీన్ ఉచిత దీపం పథకము ఉచిత బస్సు ప్రయాణం, మొదలైన పథకాలను ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు నాయుడు గారు డిసెంబర్లో హామీ ఇచ్చినట్టుగా మార్కాపురం ని కొత్త జిల్లాగా ప్రకటించడం వీటిపై అవగాహన కలిగింది రేపు జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు.

# అంబేద్కర్ గురుకుల కళాశాల బ్యాక్లాగ్ పరీక్ష తేదీ వాయిదా

## - డక్కిలి ప్రిన్సిపాల్ స్వర్ణలత

**డక్కిలి– సూర్య వాస్తవం :** డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాలలో 6 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న ( బ్యాక్లాగ్ ) సీట్లు భర్తీ ప్రవేశ పరీక్షను వాయిదా వేయడం జరిగిందని డక్కిలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలత తెలియజేశారు. వివరాలు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఆరు నుండి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లు భర్తీకొరకు మార్చి 2 /2026 తేదీన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ముందుగా ప్రకటించారని, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు మార్చి రెండో తేదీ తొమ్మిదో తరగతి విద్యార్థులకు సమ్మెటూ అసెస్మెంట్ 2 పరీక్షలు నిర్వహిస్తున్నందువలన మార్చ్ 02 బ్యాక్లాగ్ ఎంట్రన్స్ ను మార్చి 8 తేదీన నిర్వహిస్తున్నట్లు అందుకు సంబంధించి విద్యార్థులకు ముందుగానే ప్రకటించినట్లు పరీక్ష కేంద్రాలు, సమయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. అయితే ఐదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షలు మార్చి ఒకటి ఆదివారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు నిర్ణీత సమయానికి హాల్ టికెట్ తో రావాలని ఈ సమాచారాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించగలరని డక్కిలి ప్రిన్సిపాల్ స్వర్ణలత ఒక ప్రకటనలో తెలియజేశారు.





# అంగరంగ వైభవంగా అంకాళమ్మ, కుంటెమ్మ అమ్మవార్ల శాంతి పూజ





**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి పట్టణం లోని అంకాళమ్మ, కుంటెమ్మ అమ్మవార్ల మంగళవారం శాంతి పూజలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవ అనంతరం మండల పూజలు అభిషేక అర్చనలు మహాదేవయ్య వారు నిర్వహించినరు.శాంతి కార్యక్రమం చేశారు. ఉరుముల వాయిద్యాలు డప్పు ల శబ్దాలు మధ్య ఊరేగింపు చేశారు. వచ్చిన వారికి అన్న వితరణ గావించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చి హారతులు ఇచ్చారు.పూజారి రాణి, నాగన్న, యోగి ఆధ్వర్యంలో చేశారు.

# సీఎం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

## - దోర్నాల మండల జనసమీకరణ పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**డోన్ - సూర్య వాస్తవం :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ, దోర్నాల లోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు దోర్నాల మండల జనసమీకరణ పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారిగా రేపు మార్కాపురం కు వస్తున్నారని. వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో భాగంగా రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కాలువ పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన అనంతరం మార్కాపురం పట్టణంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. కావున ఈ కార్యక్రమాన్నికి కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దోర్నాల మండలంలోని గ్రామా లకు కేటాయించిన వెహికల్స్ ద్వారా తగు జాగ్రత్తలు తీసుకోని జనసమీకరణ చేసి కార్యక్రమమును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దోర్నాల సర్కిల్ ఏరియాలో రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేయాలని ఇంటింటికి తిరుగుతూ ఆహ్వాన పాంప్ లేట్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు షేక్ మబూ మండల పాటి అధ్యక్షులు, బట్టు సుధాకర్ రెడ్డి జుూజుూ చైర్మన్,జెడి. లక్ష్మయ్య రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు, జనసేన వెంకట మురళీ, ఎరువా మల్లిఖార్జున రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఎదుర మల్లయ్య ఒంగోలు పార్లమెంట్ ఎచీఖజ అధ్యక్షులు, చెంచయ్య మండల పాటి ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల పెంపకం పై శిక్షణ





**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం :** అరటి పరిశోధన స్థానం, వారి ఆధ్వర్యంలో పులివెందులలో చీని తోటలలో అంతర పంటగా చిరుధాన్యాల పెంపకం పై శిక్షణా కార్యక్రమంని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా.బి. గోవిందా రాజులు, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం, తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఐ సి ఏ ఆర్–ఐ ఐ ఎమ్ ఓఏ హైదరాబాద్ నిధులతో ఎస్ సి– సబ్ ప్లాన్ ప్రాజెక్టులో భాగంగా లింగాల మండలంలోని బోనాల, కమాసముద్రం మరియు దొండ్లవాగు గ్రామాలకు చెందిన చీని తోటలు వున్న ఎస్ సి రైతులకు స్ప్రేయర్లు, వెర్మికంపోస్టు, వేప పిండి, కొడవళ్లు మరియు ఎరువులు ఇవ్వడం జరిగింది. డా. వి.యెన్. పి. శవరామ కృష్ణ, ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్, అరటి పరిశోధన స్థానం వారు మాట్లాడుతూ చిరుధాన్యాలను అంతరపంటగా వేసుకుంటే వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. సి.ప్రత్యుష, అసిస్టెంట్ ప్రొఫెసర్, అగ్రికల్చరల్ కాలేజీ , పులివెందుల వారు వివిధ చిరుధాన్యాలు అంతర పంటగా ఎలా వేసుకోవాలి మరియు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అరటి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా. ఎ. రేష్మ (ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్), డా. వై. శిరీష, రీసర్చ్ అసోసియేట్ డా. మౌనిక, రెడ్డి శేఖర్,వై ఆర్ ఎఫ్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డి





**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల మండలం నల్గొండవారిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగేంద్ర రెడ్డి బావమరిది హరనాథ్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేంద్ర రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించిన ఆయన, వివాహ వేడుకకు విచ్చేసిన స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ నాయకులు అంకిరెడ్డి ప్రసాద్ రెడ్డి, అంకిరెడ్డి సుబ్బారెడ్డి టీడీపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నబిరసూల్ కుటుంబానికి వేల్పుల రాము పరామర్శ



**వేముల - సూర్య వాస్తవం :** వేముల గ్రామంలో గుండెపోటుతో నబిరసూల్ (65) ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల పరిషయులకు లింగాల రామలింగారెడ్డి( వేల్పుల రాము ) వచ్చి వైయస్ఆర్సీపీ సీనియర్ యువనాయకులు మునఫ్ను పరామర్శించారు. ఓదార్చారు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నబి రసూల్ మృతికి ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వేల్పుల రాము తో పాటు స్థానిక నాయకులు యర్రగొర్ల చలపతి, షేక్ మున్నీరు,యువ నాయకులు వల్లెపు హరి, మురళి,నాని, పందిపోటు బ్రహ్మం, సాకే నాగప్ప పరామర్శించిన వారిలో ఉన్నారు. మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, పలువురు సభలో పాల్గొని తొలుత నబిరసూల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తదానంతరం అక్కడి నుంచి ఇటీవల ప్రమాద వశాత్తు గాయపడిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు అబ్దుల్ ను వేల్పుల రాము పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# సిమెంట్ లారీ బోల్తా

## - డ్రైవర్‌కి స్వల్ప గాయాలు



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల టు కదిరి మార్గాన సిమెంట్ లారీ బోల్తా పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చిలుకూరు నుండి బెంగళూరుకు సిమెంట్ లారీ లోడ్ తీసుకుని వెళు తుండగా డ్రైవర్ కొద్దిపాటి కునుగు తీయడంతో పులివెందుల కదిరి మార్గాన అదుపుతప్పి లారీ బోల్తా పడడం జరిగింది. స్థానికులు గమనించి లారీ వద్దకు వెళ్లి లారీ అద్దాలు పగలగొట్టి డ్రైవర్ను బయటికి లాగి 108 ఫోన్ చేసి వైద్య చికిత్సలకు తరలించారు విషయాలు తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించడం జరుగుతోందని తెలిపారు

## ప్యారడైజ్ 'ఆయా షేర్'..

# నాని సాంగ్ అదుర్స్...

నేచురల్ స్టార్ నాని హీరోగా యంగ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న భారీ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ ది ప్యారడైజ్ నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలై ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మంగళవారం నాని పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన ఆయా షేర్ సాంగ్.. అభిమానుల్లో జోష్ నింపుతోంది. దసరా వంటి బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత నాని- శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ లో వస్తున్న ఆ చిత్రం ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ చేసుకుంది. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తాజాగా విడుదలైన ఆయా షేర్.. సాంగ్ మాస్, ఎనర్జీ, రగ్డ్ ఫీల్ తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాటకు రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఇచ్చిన మ్యూజిక్.. హై వోల్టేజ్ ఫీల్ ను తీసుకొచ్చింది. ట్రైబల్ బీట్స్ తో పాటు ఎలక్ట్రానిక్ సౌండ్స్ తో రూపొందిన ప్యారడైజ్ ఫస్ట్ ట్రాక్.. సినీ ప్రియులతోపాటు అభిమానులను తెగ మెప్పిస్తోంది. కాసర్ల శ్యామ్ లిరిక్స్ కు అడ్డుల జంగిరెడ్డి, ఆకునూరి దేవయ్య తమ గాత్రంతో ప్రాణం పోయగా, అనిరుధ్ కూడా ఆలపించడం ప్రత్యేకత. వందలాది డ్యాన్సర్ల మధ్య నాని వేసిన స్టెప్పులు సాంగ్ కు మరింత గ్రాండ్ నెస్ తెచ్చాయి. ఆ పాటను భారీ సెటప్ తో రామోజీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరించినట్లు చిత్రబృందం తెలిపింది. అయితే లాంగ్ బ్రైడ్స్, గడ్డం, రఫ్ లుక్, రెడ్ బ్లేజర్ లో నాని కనిపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. సినిమాలో ఆయన పూర్తిగా మాసీ అవతార్‌లో కనిపించనున్నారని సమాచారం. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన విజన్ తో ఒక రా, ఇంటెన్స్ వరల్డ్ ను సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించబోతున్నట్టు ఇప్పటికే టీజర్లు, పోస్టర్లు చెబుతున్నాయి. ఇక ప్యారడైజ్ సినిమా విషయానికొస్తే.. ప్రముఖ నటుడు మోహన్ బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే సంపూర్ణేశ్ బాబు, రాఘవ్ జుయాల్, సోనాలి కులకర్ణి తదితరులు నటిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఎడిటర్ గా నవీన్ నూలి, సినిమాటోగ్రాఫర్ గా సీహెచ్ సాయి, ప్రొడక్షన్ డిజైనర్ గా అవినాష్ కొల్లా వర్క్ చేస్తున్నారు. మొదట మార్చి 26వ తేదీన వరల్డ్ వైడ్ గా విడుదల చేయాలని భావించిన ప్యారడైజ్ సినిమాను రీసెంట్ గా ఆగస్టు 21వ తేదీకి వాయిదా వేశారు మేకర్స్. పాన్ వరల్డ్ రేంజ్ లో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న ది ప్యారడైజ్ ఎలాంటి హిట్ గా నిలుస్తుందో చూడాలి.



ఏదేమైనా తాజాగా వచ్చిన ఆయా షేర్.. సాంగ్ మాత్రం సినిమాపై అంచనాలను మరింత పెంచిందని చెప్పాలి.





# బ్రూక్ అద్భుత సెంచరీ...
# పాక్‌పై ఇంగ్లండ్ థ్రిల్లింగ్ విక్టరీ

- సూపర్ 8 పోరులో పాకిస్థాన్‌పై 2 వికెట్ల తేడాతో గెలుపు
- చివరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్
- 165 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో ఛేదించిన ఇంగ్లండ్
- 50 బంతుల్లో 100 పరుగులు చేసిన ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్
- 4 వికెట్లతో రాణించిన పాక్ బౌలర్ షహీన్ అఫ్రిది

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో ఇంగ్లండ్ అద్భుత విజయం సాధించింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (100) అసాధారణ సెంచరీతో చెలరేగడంతో, పాకిస్థాన్‌పై 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది.

పల్లెకెలె వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 165 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్ (0), జోస్ బట్లర్ (2) ఘోరంగా విఫలమయ్యారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఒంటిచేత్తో ఇన్నింగ్స్‌ను నడిపించాడు. కేవలం 51 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో 100 పరుగులు చేసి జట్టును విజయానికి చేరువ చేశాడు. అయితే బ్రూక్ సెంచరీ తర్వాత ఔటవ్వడంతో మ్యాచ్ ఒక్కసారిగా ఉత్కంఠగా మారింది. ఆ వెంటనే నవాజ్ బౌలింగ్ లో విల్ జాక్స్ (28), జేమీ ఓవర్టన్ (0) కూడా ఒకే ఓవర్లో వెనుదిరగడంతో ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. ఒకానొక దశలో పాకిస్థాన్ గెలుస్తుందనిపించింది. కానీ చివర్లో జోఫ్రా ఆర్చర్ (5) కీలక బౌండరీ బాదడంతో ఇంగ్లండ్ ఊపిరి పీల్చుకుంది. పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది 4 వికెట్లతో సత్తా చాటాడు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఆ జట్టులో సాహిబ్జాదా ఫర్హాన్ (63) అర్ధ సెంచరీతో రాణించాడు. బాబర్ ఆజం (25), ఫఖర్ జమాన్ (25) ఫర్వాలేదనిపించారు. ఇంగ్లండ్ బౌలర్లలో లియామ్ డాసన్ 3 వికెట్లు పడగొట్టగా, జోఫ్రా ఆర్చర్, జేమీ ఓవర్టన్ చెరో రెండు వికెట్లు తీశారు.

## నేటి నుంచి రంజీ ఫైనల్

- జమ్మూకాశ్మీర్‌తో కర్ణాటక ఢీ
- ఉదయం 9.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

హుబ్లీ : సుమారు 4 నెలలుగా సాగుతున్న రంజీ ట్రోఫీ అంతిమ ఘట్టానికి చేరుకుంది. తొలి మ్యాచ్‌లో ముంబయి చేతిలో 35 పరుగుల తేడాతో ఓడిన జమ్మూ కాశ్మీర్.. గ్రూప్ దశ ఆఖరు మ్యాచ్‌లో మెరుపు విజయంతో నాకౌట్ బెర్త్ ఖాయం చేసుకున్న కర్ణాటక టైటిల్ పోరుకు చేరుకుంటాయని ఎవరూ ఊహించలేదు. నాకౌట్‌లో ఇటు జమ్మూ కాశ్మీర్, అటు కర్ణాటక సాధికారిక ప్రదర్శన కనబరిచాయి. దేశవాళీ సర్క్యూట్‌లో బలమైన జట్లు ఢిల్లీ, మధ్యప్రదేశ్, బెంగాల్‌పై జమ్మూ కాశ్మీర్ గెలుపొందగా.. కర్ణాటక నాకౌట్‌లో ఎదురులేని విజయాలు సాధించింది. క్వార్టర్స్‌లో ముంబయిపై 4 వికెట్ల విజయంతో పాటు సెమీస్‌లో ఉత్తరాఖాండ్‌పై పరుగుల మోత మోగించింది. ఇప్పుడు ఈ రెండు జట్లు టైటిల్ పోరులో తలపడేందుకు సిద్ధమయ్యాయి. జమ్మూ కాశ్మీర్ తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుని టైటిల్‌పై కన్నేయగా.. కర్ణాటక రికార్డు తొమ్మిదో టైటిల్ వేటలో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. 14 సార్లు రంజీ ట్రోఫీ ఫైనల్లో ఆడిన కర్ణాటక.. 8 సార్లు విజేతగా నిలిచింది. బౌలింగ్ వర్సెస్ బ్యాటింగ్! రంజీ ట్రోఫీ ఫైనల్లో జమ్మూ కాశ్మీర్ బౌలర్లు, కర్ణాటక బ్యాటర్ల మధ్య పోటీ ఫలితాన్ని నిర్దేశించనుంది. పరుగుల సునామీతో కర్ణాటక జోరుమీదుండగా.. వికెట్ల వేటలో జమ్మూ కాశ్మీర్ ముందుంది. జమ్మూ కాశ్మీర్ బౌలర్లలో అకిబ్ నబి 9 మ్యాచ్‌ల్లో 55 వికెట్లు పడగొట్టగా.. నాయర్ 12 ఇన్నింగ్స్‌ల్లో 699 పరుగులు, దేవదత్ పడిక్కల్ 9 ఇన్నింగ్స్‌ల్లో 532 పరుగులు చేశారు. కెఎల్ రాహుల్ 6 ఇన్నింగ్స్‌ల్లో 457 పరుగులు చేశాడు.

## శాసన మండలిలో పులివెందుల ఫ్యాక్షన్ సెగ

**- వైఎస్ కుటుంబంపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి తీవ్ర విమర్శలు**

**- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదు**

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల అర్బన్ - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో పులివెందుల పాత ఫ్యాక్షన్ చరిత్ర మరోసారి చర్చకు వచ్చింది.వైసీపీ నేతలు ప్రజా స్వామ్యం గురించి మాట్లాడు తుండగా టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జోక్యం చేసుకుని వైఎస్ కుటు ంబంపై, వైసీపీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2006లో సొసైటీ ఎన్నికల సమయంలో జరిగిన దాడులను గుర్తు చేశారు. అప్పట్లో వైఎస్ కుటు ంబీకుల ఒత్తిడితో టీడీపీ కార్యకర్తలపై అన్యాయంగా హత్యాకేసులు పెట్టారని,తన ఇంటిని,పార్టీ కార్యాల యాన్ని డైనమైట్లు పెట్టి కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజు పెట్టిన అక్రమ కేసుల వల్ల గత 20 ఏళ్లుగా తాము కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని,తన భార్యాపిల్లలు ఎంతో మనోవేదన అనుభవించారని ఆయన పేర్కొన్నారు. గెలిచిన అభ్యర్థినైన తనను లారీలో జంతువులా తీసుకువెళ్లిన సంఘటనలు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, అటువంటి వారు నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ఇదే సమయంలో వైసీపీ నేత బొచ్చ సత్యనారాయణ స్పందిస్తూ రాజారెడ్డిని (వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి) ఎవరు చంపారో చెప్పాలని ప్రశ్నించారు.రాజశేఖర్ రెడ్డి కక్ష తీర్చుకోలేదు కాబట్టే శాంతి నెలకొందని వాదించారు. పులివెందుల రాజకీయాలు, గత ఫ్యాక్షన్ గొడవలు, వైఎస్ కుటుంబం రాజకీయ ఎదుగుదలపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి చేసిన వ్యాఖ్యలు శాసన మండలిలో తీవ్ర దుమారం రేపాయి.


## మఠాధిపతి పట్టాభిషేక ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ వీర నారాయణరెడ్డి



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం లో జరుగు మఠాధిపతి పట్టాభిషేక మహోత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ వీరనారాయణరెడ్డి అలాగే శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్నారు. వీరికి మఠం యజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేసి తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాములవారిని దర్శించుకున్నారు. పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాలపై మఠాధిపతి, శ్రీ దత్తాత్రేయ స్వామి పిపిఎన్ ప్రసాద్ తో చర్చించారు. నా వంతు సహాయ సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీపీ వీర నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్లటూరు శివారెడ్డి, నరసింహ గౌడ్, ఆవుల దస్తగిరి తదితరులు ఉన్నారు.

## సీఐ రమణ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు

**- భారీగా బంగారు, నగదు, పత్రాలు స్వాధీనం**





**పులివెందుల క్రైమ్ - సూర్య వాస్తవం:** సింహాద్రి పురం పోలిస్టేషన్లో లంచం తీసుకుంటూ ఎస్సైతో సహా ఏసీబీకి పట్టుబడిన సీఐ ఎన్వి రమణ నివాసంలో తెల్లవారుజాము వరకు ఏసీబీ అధికారులు సోదాలు నిర్వ హించారు. ఏసీబీ అధికారులు నాలుగు బృందాలుగా సిఐ రమణకు చెందిన బంధువులు కదిరి, తదితర బంధువుల గృహాలలో కూడా సోదరులు నిర్వహించారు. అంతకుముందు స్థానిక మైత్రి లేఔట్ లోని సీఐ ఇంటిలోని విలువైన బంగారు వస్తువులు, డాక్యుమెంట్లు ఒక హోమ్ గార్డ్ రెండు సంచుల్లో తరలిస్తుండగా ఏసీబీ అధికారులు తనిఖీలకు రావడంతో హోంగార్డ్ ఆ వస్తున్న అక్కడే వదిలి పరార్ అయినట్లు స్థానికులు తెలిపారు. హోంగార్డ్ పారవేసిన వస్తువులను డాక్యుమెంటను ఏసీబీ అధికారులు స్వాధీన పరుచుకున్నారు. సీఐ నివాసంలో ఆదాయానికి మించిన బంగారు, ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఇప్పటికైనా సీఐ నివాసాలు బ్యాంకులో రిజిస్టర్ కార్యాలయాలు తనిఖీ చేపట్టామని, ఇంకా దర్యాప్తు చేపట్టాల్సి ఉందని దర్యాప్తు పూర్తి అయ్యాక ఆదాయానికి మించిన ఆస్తులు తేలితే సీఐ రమణ పై మరొక కేసు నమోదు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం సీఐ రమణ ఎస్ఐ అనిల్ కుమార్‌లను ఏసీబీ అధికారులు కర్నూలు కోర్టుకు తరలించారు.

# తెలంగాణ గ్లోబల్ పెట్టుబడుల దిశగా అడుగులు

**- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0 త్వరలో**



**హైదరాబాద్ - సూర్య వాస్తవం:** తెలంగాణ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రాధాన్య గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో త్వరలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0 అమలు చేయనున్నట్లు ప్రకటించారు.మంగళవారం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహించిన గ్రోత్ ఎక్స్ 2026 సదస్సును జూబ్లీహిల్స్ లోని జెఆర్సీ కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభించిన అనంతరం ఆయన ఈ విషయాలు వెల్లడించారు. పరిశ్రమల వృద్ధి వేగవంతం చేయడం, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలపరచడం, పెట్టుబడులకు భరోసా కల్పించడం లక్ష్యంగా పరిశ్రమల భాగస్వాములతో సంప్రదింపుల ద్వారా ఈ విధానం రూపొందిం చబడు తుందని మంత్రి తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సుమారు 200 బిలియన్ డాలర్లుగా ఉన్నదని, దానిని 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సమతుల ప్రాంతీయ అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు దిశల వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ సాంకేతికతలపై దృష్టికృత్రిమ మేధస్సు మరియు ఇండస్ట్రీ 5.0 పనితీరును, వ్యాపార నమూనాలను పూర్తిగా మార్చుతున్నాయని పేర్కొంటూ, భవిష్యత్తులో పోటీ సామర్థ్యం సంస్థలకంటే బలమైన ఎకోసిస్టమ్‌లపై ఆధారపడుతుందని మంత్రి అన్నారు. ప్రభుత్వం కేవలం అనుమతులు ఇచ్చే నియంత్రణ సంస్థగా కాకుండా పరిశ్రమలతో కలిసి పనిచేసే భాగస్వామిగా వ్యవహ రిస్తుందని తెలిపారు. దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకంగా తెలంగాణ విజన్ 2047 సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధానం అవసరంబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, వైద్య నిపుణుడు డా డి నాగేశ్వరరెడ్డి, ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు ఆర్ రవికుమార్, బాల పెద్దిగారి తదితరులు కూడా సభలో మాట్లా డారు. ఈ సందర్భంగా ప్రజా సైన్స్ వేదిక అధ్యక్షుడు డా .యం. సురేష్ బాబు, జవ్వాజి నిఖిల్ మంత్రిని కలిసి ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో కం ప్యూటర్స్, ఎలెక్ట్రానిక్స్, ఐటీ, ఏఐ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయడం, ఐటీ ఆధారిత సేవలను అమలు చేయడం, అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల్లో పరిశ్రమ--విద్యాసంస్థల పరస్పర సహకారం పెంపు కోసం ప్రతిపాదనలు సమర్పించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్న అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు



**వికారాబాద్ - సూర్య వాస్తవం:** తెలంగాణ రాష్ట్రంలో డిస్టిస్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అవగాహన సదస్సులో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు నేరుగా ప్రజల వద్దకు వెళ్తున్నారు. ఇందులో భాగంగా ఏడుగురు (7) డీసీసీ సభ్యులతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకు నేందుకు అవగాహన సదస్సులు నిర్వహించారని ఆయన తెలిపారు.. ఈ క్రమంలో ఈ ప్రత్యేక కమిటీ వికారాబాద్ జిల్లా, వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో పర్యటించింది. అన్నమయ్య జిల్లా డీసీసీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఈ సదస్సులో పాల్గొని గ్రామస్తులతో నేరుగా ముఖాముఖి నిర్వహించారని ఆయన తెలిపారు. పచ్చని పొలాల మధ్య ఏర్పాటు చేసిన టెంట్ కింద కుర్చీల్లో ఆసీనులైన రైతులు, యువకులు, వృద్ధులతో ఆయన ఆత్మీయంగా సంభాషించారు. గ్రామీణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల లేమి, తదితర స్థానిక అంశాలపై ఆయన ప్రజలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలు స్వయంగా వెల్లడించిన సమస్యలను, వారు వ్రాతపూర్వకంగా అందించిన ఫిర్యాదులను ఆయన అక్కడికక్కడే నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యతను నిర్మూలిద్దాం

**- పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ**

**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం:** నిరక్షరాస్యతను కలిసికట్టుగా అందరం కలిసి నిర్మూలిద్దామని శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ పిలుపునిచ్చారు. మంగళవారం పుట్టపర్తి ఆర్టీవో కార్యాలయంలో ఉల్లా స్ అక్షరాంధ్ర కార్యక్రమం పోస్టర్లను ఆమె విడుదల చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని అందువల్ల సాయంత్రం వేళలో ప్రతి ఒక్కరు వయోజన విద్య కేంద్రానికి వెళ్లి చదువుకోవాలని సూచించారు. విద్యకు సంబంధించి నిరక్షరాసుల్లో పూర్తి అవగాహన కల్పించి అక్షరాస్యత శాతాన్ని పెంచాలని అన్నారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించారని అందువల్ల మనమందరం కూడా నిరక్షరాశుల్లో పూర్తి అవగాహన కల్పించడానికి కృషి చేద్దాం అన్నారు. అక్షరాస్యత శాతాన్ని పెంచడంలో మన జిల్లాను మొదటి స్థానంలో నిలిపే విధంగా ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు అనంతరం ఉల్లాస అక్షరాంధ్ర పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏఓ షాబుద్దీన్ డిప్యూటీ తహసిల్దార్ సునీత సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం కొత్త చెరువులో డీఈవో కృష్ణప్ప, ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర పోస్టర్స్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్ర మంలో కదిరి డివిజన్ ఉల్లాస్ అక్షరాంధ్ర పర్యవేక్షకుడు సుధాకర్, డీఈవో సీసీ సాయినాథ్, ఎస్ఎస్ఏ సూపరింటెండెంట్ బాలరామిరెడ్డి , ఎస్ఎస్ ఏ సెక్టోరియల్ అధికారులు, ఏపీఎం నారాయణమ్మ, ఏపీవో జి సూర్యనారాయణ , డిప్యూటీ ఎంపీడీఓ జయరాం, టైపిస్ట్ సూరి , మండల డి ఆర్ డి ఏ సీసీ లు, సిబ్బంది పాల్గొన్నారు.






## రాయచోటి తహసీల్దార్ కార్యాలయంలో వారి రూటే సపరేట్..!

**- చేయి తడపందే పనులు కాలేదంటున్న బాధితులు**

**- ఒకరి భూములు ఇంకొకరికి ఎక్కించి తిప్పు కొంటున్నట్లు సమాచారం**

**- ఎక్కువగా పట్టణ ప్రాంతశీల్లో నే ఈ తంతు...**

**- ఈ తహశీల్దార్ హయాంలోనైనా అవినీతి తగ్గేనా!**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** అన్నమయ్యజిల్లా లోని రాయచోటి లోని కాసిల్దార్ కార్యాలయంలో అవినీతి రోజుకు పెరిగిపోతుందంటూ రాయచోటి పట్టణ ప్రాంతంలోని పలువురు ఆరోపిస్తున్నారు. సర్వే ఆన్లైన్ తదితర పనులు చేసుకోవాలన్న కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు తప్పడం లేదంటూ పలువురు బాధితులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అంతేకాకుండా తాసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది నుంచి వీఆర్వో, సర్వేయర్లు చేయి తడపందే పనులు చేయడం లేదన్న ఆరోపణలు భారీగానే వినబడుతున్నాయి నిత్యం కార్యాలయం వద్దకు వచ్చి పనులు జరగకపోవడంతో వెనుతిరిగి పోవాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. చిన్న పని కావాలన్నా తమ ప్రాంతం లోకి వచ్చి భూములు సరిచేయాలన్న ముడుపులు ముట్టందే వచ్చి పనులు చేయడం లేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన తిరిగి కిందిస్థాయి అధికారులకే ముట్ట చెప్పడంతో అప్పుడెప్పడంతో వారు కూడా నాచుతూ తమకు కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటూ తమ పనులు సాగనివ్వడం లేదని ఆరోపణలు వినపడుతున్నాయి. ఏది ఏమైనా రాయచోటి కార్యాలయానికి నూతనంగా వచ్చిన తాసిల్దార్ నరసింహ కుమార్ ఈ అవినీతి అక్రమాలను చక్కదిద్ది బాధితులకు న్యాయం చేస్తారా అన్న ధోరణిలో బాధితులు కార్యాలయం వద్దకు వస్తున్నామని చెబుతున్నారు. అంతే కాకుండా జిల్లా అధికారులు కూడా కాస్త దృష్టి సారించి రాయచోటి తాసిల్దార్ కార్యాలయం పై నిగా ఉంచి అవినీతి అక్రమాలకు పాల్పడే వారిపై తగు చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ పనులు చేయించాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# 14వ బెటాలియన్ అభివృద్ధికి కేరాఫ్‌గా మారిన బండారు శ్రావణి శ్రీ

- రూ.1.94తో బీటీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ
- ఎమ్మెల్యే సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసిన బెటాలియన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య, సిబ్బంది



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** అనంతపురం జంతలూరు గ్రామంలోని 14వ బెటాలియన్ లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. రూ.1.94 కోట్ల వ్యయంతో 4.08 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రత్యేక చొరవ, సహకారం, అధికారులతో సమ న్వయం ఫలితంగానే ఈ అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల తో ప్రజా " ప్రతినిధులు మండల అధ్యక్షురాలు దాసరి సునీత, అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, డిఎస్పీ వెంకట శివారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శివానంద, పోలీస్ బెటాలియన్ అధికారులు కలిసి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ రోడ్లు పూర్తయిన తర్వాత బెటాలియన్ సిబ్బంది, గ్రామస్తులకు మెరుగైన రాకపోకలు సులభమవడంతో పాటు అత్యవసర సేవలు వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు పేర్కొ న్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగి, రవాణా వ్యవస్థ మరింత సౌకర్యవంతంగా మారనుందని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, మౌలిక సదు పాయాల కల్పనలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే కి స్థానిక ప్రజలు, పోలీస్ అధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పనులను నాణ్యత ప్రమాణా లతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాము, పి.వి రాజులు, సుధీర్ కుమార్, బిడబ్ల్యుఓ ఆఫీసర్ ఆర్ ఎస్ ఐ శ్రీధర్, క్యూ ఎం రిజర్వ్ సబ్ -ఇన్స్పెక్టర్ సుధీర్, ఆర్ ఎస్ ఐ లు జే ఏ చంద్రబాబు, మధుబాబు, బుల్లేనారాయణ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దయ్య, పోలీస్ ఆఫీసర్స్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ





**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురంలో శ్రీవారి సేవకులు పాఠశాల విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పెన్నులు, గ్రాఫ్ బుక్‌లను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలలో భాగంగా 50 మంది విద్యార్థులకు పరీక్షల సమయంలో అవసరమైన నాలుగు పెన్నులు, రెండు పెన్సిళ్లు, స్కేలు, ఎరేజర్, గ్రాఫ్ బుక్ లను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ అనిల్, ప్రకాష్, సురేష్, శివ, నాగరాజు, హనుమంతు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు

**- ఎస్ఐ నాగ మధు**



**కణేకల్ – సూర్య వాస్తవం:** కణేకల్ పట్టణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగేలా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ పి జగదీశ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనధికార వ్యక్తులు గుమిగూడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, ఎస్ఐలు, పోలీసు సిబ్బందిని నియమించి, పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షణ కొన సాగిస్తున్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా నిషేధిత వస్తువులు తీసుకురాకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత కోసం ప్రత్యేక పోలీసు ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేశారు. ఎగ్జామ్స్ సెంటర్ల పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై నాగమధు తెలిపారు.

# రెండవ రోజుకు చేరిన అంగన్వాడీల రిలే దీక్షలు

**- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ పిఎఫ్ అమలు చేయాలి : సిఐటియు**



**పత్తికొండ – సూర్య వాస్తవం:** పత్తికొండ పట్టణంలో కోరమండల్ ముందు అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరాయి మంగళవారం రెండవ రోజు దీక్షలో అంగన్వాడి హెల్పర్స్ నాయకురాలు అంజనమ్మ, విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర, మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని గ్రాట్యూటీ పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రేపటి తరం కోసం నేటి బాలలు వారి తల్లులు సంరక్షణ పనులలో అంగన్వాడీల శ్రమ బాధ్యతలు కీలకంగా మారాయని గర్భిణీలు బాలింతలు , శిశువులు పిల్లల ఆరోగ్యాలను కాపాడటంలో వారికి సమతుల్య ఆహారాన్ని అందించడంలో పిల్లల మనోవికాశాలను మెరుగ ుపరచడంలో ఐసిడిఎస్ లక్ష్యాలను ముందుకు తీసుకు పోతున్నది అంగన్వాడీ లని ప్రభుత్వం గుర్తించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టం ప్రకారం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్న మినీ వర్కర్ల అనుభవాన్ని పరిగణంలోకి తీసుకుని వారిని మెయిన్ వర్కర్లుగా మెయిన్ సెంటర్లుగా మార్చాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు రంగారెడ్డి దస్తగిరి తుగ్గలి మండలం సిఐటియు కార్యదర్శి శ్రీరాములు మద్దికేర మండలం సిఐటియు కార్యదర్శి బురుజుల రాముడు ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి ఎం రమేష్ కాశి రైతు సంఘం నాయకులు రాజుల సారప్ప. ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి హెల్పర్లు లక్ష్మీదేవి ఫక్రున్ బి భూదేవి గాయత్రి అనసూయ అనురాధ లలితమ్మ మీనాక్షమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పోస్ట్ మాస్టార్ శివశంకర్‌కు ఘన సత్కారం



**పత్తికొండ – సూర్య వాస్తవం:** పత్తికొండ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని చిన్నహుల్తి బ్రాంచ్ పోస్టుమాస్టరుగా పనిచేస్తున్న సింగం శివశంకర్‌కు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి ఎం జ్యోతిరాధిత్య సింధియా, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేత సన్మాన కార్యక్రమం జరిగి అవార్డును ప్రధానం చేయటం జరిగింది. ఇందులో భాగంగా పత్తికొండ బ్రాంచ్ మరియు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు, మరియు కేపిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, డాక్టర్ ఎస్ రామ్మోహన్, అఖిలభారత్ ఆర్య కటిక రాష్ట్ర అధ్యక్షుడు కే సాయి ప్రసాద్ చేతుల మీదుగా సన్మానం చేరింది పత్తికొండ పోస్ట్మాస్టర్ ఎం నాగప్ప, పోస్ట్ ఆఫీస్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లాలో "ఇరిగెల" కుటుంబానికి పెద్దపీట..



**ఆర్లగడ్డ – సూర్య వాస్తవం:** జనసేన పార్టీ నంద్యాల జిల్లాలో ఆర్లగడ్డ నియోజకవర్గాని కి చెందిన "ఇరిగెల" కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం అందుకు అనుగుణంగా చర్యలు ప్రారంభించి నట్లు విశ్వసనీయ వర్గాలువెల్లడించాయి స్థానిక సంస్థలు, నంద్యాల జిల్లా "ఇరిగెల" కుటుంబానికిజనసేన పార్టీ ల్లో సరైన ప్రతినిధిత్వం కల్పించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతున్నది ఆశభావం వ్యక్తం చేశారు అలాగే నంద్యాల జిల్లాలో "ఇరిగెల" కుటుంబ రాజకీయంగా జిల్లాలో బలమైన కుటుంబం కావడంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండలాల్లో జనసేన పార్టీ నాయకులతో సఖ్యతగా ఉండడంతో "ఇరిగెల" కుటుంబానికి పెద్దపీట వేయాలని నిర్ణయించుకున్న జనసేన పార్టీ అధిష్టానం, ఇటీవల జరిగిన కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషించిన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ జనసేన పార్టీ "ఇరిగెల" కుటుంబం నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వను న్నట్లు స్పష్టమైన సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది, కష్టపడి పని చేసే నాయకులందరూ పార్టీకి విలువైన వారిని గుర్తించి ముందుకు తీసుకెళ్లడం జనసేన పార్టీ ధ్యేయమని పేర్కొంటు న్నారు ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా ఆర్లగడ్డ జనసేన పార్టీ నాయకులు "ఇరిగెల బ్రదర్స్" మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం తాళ్లూరి ని, ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ లో నంద్యాల జిల్లాలో ఇవ్వాల్సిన పదవులు ప్రాధాన్యత అవకాశాల పై చర్చించినట్లు తెలుస్తుంది విశ్వసనీయ వర్గాల తెలిపిన వివరాల ప్రకారం నంద్యాల జిల్లాలో "ఇరిగెల కుటుంబానికి" తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు కష్టపడి పని చేసే నాయకులు ఎప్పుడూ మరుగు నపడ కూడదనే అభిప్రాయం పార్టీ నాయకత్వంలో వ్యక్తమవు తున్నాయి మొత్తం గా చూస్తే నంద్యాల జిల్లా లో జనసేన పార్టీ కి "ఇరిగెల కుటుంబానికి ప్రాధాన్యం మరింత దృఢపడే అవకాశం కనిపిస్తున్నట్లు తెలుస్తుంది ....



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )